01ATP15F_01ATP15F.qxd 15-08-2025 PM 11:26 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 16 ఆగస్టు 2025 పేజీలు : 04

- రాబోవు ఐదు సంవత్సరాల్లో 15 శాతం వృద్ధిరేటే లక్ష్యం
- మహిళల ఉచిత ప్రయాణానికి 315 బస్సులు సిద్ధం
- మంత్రి సవిత

జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచుతాం

త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్న దృశ్యం.

మంత్రికి స్వాగతం పలుకుతున్న జిల్లా ఎస్పీ వి.రత్న

పరేడ్ వాహనంపై గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి సవిత

వేదికపై ప్రసంగిస్తున్న మంత్రి ఎస్. సవిత

శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి

నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతున్నామని రాష్ట్ర చేనేత, జౌళి, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, బీసీ సంక్షేమ శాఖల మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోవు ఐదు సంవత్సరాల్లో స్వర్ణాంధ్ర 2047 విజన్ కు సంబంధించి 15 వృద్ధిరేటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. బిఫోర్ విధానం ద్వారా అనగారిన కుటుంబాలను పేదరికం నుండి బయటకు తీసుకురావాలన్న లక్ష్యంతో అట్టడుగున ఉన్న 20 పేద కుటుంబాలను అత్యున్నతంగా ఉన్న 10 శాతం సంపన్నుల సహకారంతో అభివృద్ధి చేయడం ముఖ్య లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగా మన జిల్లాలో 46209 బంగారు కుటుంబం గుర్తించి 37,200 బంగారు కుటుంబాలను 5632 మార్గదర్శకులను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం కింద జిల్లాలో ప్రతి డిపోలో 196 పల్లె వెలుగు 14 ఆల్ట్రా పల్లె వెలుగు 105 ఎక్స్ప్రెస్ బస్సులో మొత్తం 315 బస్సులను సిద్ధం చేశామని రోజుకు సుమారు 40000 మంది మహిళా ప్రయాణికులు లబ్ధి పొందే అవకాశం ఉన్నట్లు మంత్రి తెలియజేశారు. వాట్సప్ గవర్నమెంట్ ద్వారా 700 రకాల పైగా పౌర పొందవచ్చు అన్నారు. అన్నా క్యాంటీన్ ల ద్వారా ఐదు రూపాయలకే భోజనం అందిస్తున్నామని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద రూ.1392.79 కోట్లు పంపిణీ చేసామన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.249.60 కోట్లు, అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ క్రింద రూ.180.87 కోట్లు, ఎన్ఆర్ఈజీఎస్ క్రిందరూ. 126 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ క్రింద రూ.45 కోట్లు, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం క్రింద రూ.34.24 కోట్లు, గోకులం నిర్మాణాలకు రూ.30 కోట్లు కోట్లు చేనేత పెన్షన్ క్రింద రూ.5.84 కోట్లు మొత్తం 2087.89 కోర్టులో పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 202526 ఖరీఫ్ లో 6321 వేరుశనగను రూ.23.5 కోట్ల రాయితీతో 75,058 మంది రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 68,841 క్వింటాళ్ల కంది రాగులు కొనుగోలు చేసి మొత్తం 55. 24కోట్లరూపాయలు రైతులకు చెల్లించామన్నారు. మన జిల్లాలో 65859 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగు అవుతున్నాయని 12.68 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించామన్నారు. 2025 26 సంవత్సరానికి 3952 యూనిట్లకు 13.81 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు. సూక్ష్మ సాగునీటి పథకం కింద 666.72 హెక్టార్లలో 501 మంది రైతులకు పరికరాలు అందించడం జరిగిందన్నారు. పట్టు పరిశ్రమ శాఖ ద్వారా రూ.3.899 కోట్లు ఖర్చు చేసి మలబరి పెంపకం చెట్ల నిర్మాణం పనిముట్ల యాంత్రీకరణ సబ్సిడీఅందించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మత్స్య శాఖ ద్వారా 12250 టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా 2243 మెట్రిక్ టన్నుల చేపలను ఉత్పత్తి చేసి 18.31 వృద్ధిరేటు సాధించడం జరిగిందన్నారు. జల వనరుల శాఖ ద్వారా 83,486 ఎకరాల ఆయకట్టుకు నీరు సరఫరా చేసామని జపాన్ బ్యాంకు నిధులతో 5.21 కోట్లతో 69 ఎకరాలు నాబార్డ్ పథకం కింద 9.3 లక్షలతో 249 ఎకరాలు స్థిరీకరణ కోసం చర్యలు తీసుకున్నామన్నారు. అందరిని స్రవంతి ద్వారా జిల్లా నిర్మాణం కొరకు 680 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని 30 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి ఉపాధి సృష్టి లక్ష్యంగా 10,514 సుష్మ చిన్న మధ్య భారీ తరహా పరిశ్రమల రూ. 33,089 కోట్ల పెట్టుబడితో 60,682 మందికి ఉపాధి కల్పించామని, 20720 కోట్ల రూపాయల పెట్టుబడితో 2853 మందికి ఉపాధ్యాయ అవకాశాలు కల్పించేది నిజంగా మరో 28 భారీ పరిశ్రమలు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. త్వరలో చేనేత కళాకారుల కుటుంబాలకు నెలకు 2 యూనిట్లు, పవర్లూమ్ యూనిట్లకు 500 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. జిల్లాలో 1367 రేషన్దుకాణాలద్వారా 5,67,118 రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, అదనంగా డెబిట్ కార్డ్ తరహా కొత్త రైస్ కార్డులను 59, 723 మంది లబ్ధిదారులకు ఈనెల 25 నుండి అందిస్తున్నట్లు తెలియజేశారు. భగవాన్ సత్యసాయి జయంతి సందర్భంగా 14 పర్యాటక ప్రాజెక్టులకు రూ.29 కోట్ల విలువైన ప్రాజెక్టు నివేదికలు సమర్పించామని, ఇప్పటికే పూర్తయిన 31 ప్రాజెక్టులకు 100 కోట్ల వ్యయంతో లేపాక్షి ప్రాంతంలో మౌలిక వసతులు ప్రణాళిక రూపొందించబడిందన్నారు. జిల్లాలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి తమ సేవ శక్తుల కృషి చేస్తున్నట్లు మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్, జిల్లా ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ పార్థసారథి, ఆర్డీవో సువర్ణ, డీఎస్పీలు విజయ్ కుమార్, ఆదినారాయణ, డి ఎ వో సుబ్బారావు, వివిధశాఖలజిల్లా ఉన్నతాధికారులు, స్థానిక నాయకులు బి.రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ, సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి ,ముమ్మనేని వెంకటరాముడు, గూడూరు ఓబులేసు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

79వ భారత స్వతంత్ర దినోత్సవ సందర్భంగా అనేకమంది అధికారులకు అవార్డులు

- ప్రధానం చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 15 ప్రభాతవార్త

79వ భారత స్వతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మరియు ప్రణాళిక మరియు వాణిజ్య పన్నుల శాఖ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి అయ్యావుల కేశవ్ చేతులు మీదుగా అనేకమంది అవార్డులు అందుకున్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు కవాతును తిలకరించిన మంత్రి పయ్యావుల కేశవ్. అలాగే జిల్లాలోని అధికారులు అవార్డు అందుకున్న వారిలో. అనంతపురం సమాచార పౌర సంబంధాల శాఖ(డీ.ఐ.పీ.ఆర్.ఓ)కార్యాలయంలో పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ (శిశివీ)గా పనిచేస్తున్న వి.సూర్యనారాయణరెడ్డికి జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు లభించింది.

అలాగే డీ.ఐ.పీ.ఆర్.ఓ కార్యాలయంలో పనిచేస్తున్న టైపిస్ట్ కె.దామోదర్ రెడ్డి, ఫోటోగ్రాఫర్లు కె.కోటప్ప, కె.కిరణ్ బాబులకు కూడా ఉత్తమ అవార్డులు లభించాయి. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డులను వారు అందుకున్నారు. అలాగే సర్వే శాఖ ఏడి రూప నాయక్, ఏ డి సి సి బ్యాంకు సీఈఓ సురేఖ రాణి, రెండవ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీకాంత్ యాదవ్. అర్బన్ డిఎస్పి శ్రీనివాసరావు, రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు, మంత్రి పయ్యావుల కేశవ్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అసువులు బాసిన అమరవీరుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం

– జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే, ఎంపిలు

అనంతపురం ఆగస్టు 15 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సాధన కోసం ఎందరో మహానుభావులు అసువులు అర్పించి ప్రాణత్యాగ ఫలితమే మనకు స్వాతం త్ర్య దినోత్సవమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నగరపాలక సంస్థలో నగర మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటి మేయర్ వాసంతి, కొగటం విజయ భాస్కర్రెడ్డి, నగర కమిషనర్ బాలస్వామి, డిప్యూటి కమిషనర్ డాక్టర్ పావని తదితరులు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యాక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, అమరవీరుడు పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛాయితమైన జీవితం సాగిస్తున్నారన్నారు. అనంతరం పి-4 కార్యక్రమ ంలో భాగంగా 25 కుటుంబా లను దత్తత తీసుకుని ఎమ్మెల్యే దగ్గుపాటి కుమార్తె దగ్గుపాటి అశ్రితను ఎంపి, ఎమ్మెల్యే, కమిషనర్, డిప్యూటి కమిషనర్ లతో

మట్లాడుతున్న ఎమ్మెల్యే, ఎంపి, మేయర్ తదితరులు

పాటు నగరపాలక సంస్థ అధికారులు ఘనంగా సన్మా నించి, చిన్న వయస్సులోనే గొప్ప నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. అనంతరం నగరపాలక సంస్థలో అవార్డులు దక్కించుకున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.డి. షాకీర్హుసేన్, డిఈ సత్యనారాయణ, ఆర్ఓ విజయ కుమార్, ఏఈ రాజశేఖర్రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు ఎం.డి.మురళీ మోహన్, ఎం.ఆశాబేగంలకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం అమలు చేశాం

- రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

జెండా ఊపి మహిళల ప్రయాణ ఉచిత బస్సులను ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఆర్టీసి జోనల్ చైర్మన్ పూల నాగరాజు, ఇన్చార్జ్ కలెక్టర్ శివనారాయణ శర్మ తదితరులు

అనంతపురం ఆగస్టు 15 ప్రభాతవార్త

సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ఆర్టీసి ఎక్స్ప్రెస్, ఆర్డినరి బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య, పన్నులు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం ఆర్టీసి బస్టాండులో స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఆర్టీసి ఇన్చార్జ్ ఆర్ఎం శ్రీలక్ష్మి, ఆర్టీసి జోనల్ చైర్మన్ పూల నాగరాజులతో కలిసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ ప్రారంభోత్సవకార్యాక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీని సూపర్సిక్స్లో భాగంగా అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లు సంయుక్తంగా ఈ రోజు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాని న్ని ప్రారంభించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా నియోజకవర్గ ఎమె ్మల్యేలు పండుగ వాతావరణంలో ఈ ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందికరంగా వున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, తల్లికి వందనం పేరుతో బడికి ఎంతమంది పిల్లలు వెళుతుంటే అందరికీ అమలు చేశామని, అలాగే విద్యార్థులకు యూనిఫారం, బుక్స్తో కూడిన కిట్స్ను అందజేశామన్నారు. సాధ్యమైనంత త్వరలోనే చేనేత కార్మికులకు రూ.25వేలు ఇచ్చే కార్యక్రమం చేపడుతామన్నారు. అనంతరం బాస్టాండు ఆవరణంలో ఏర్పాటు చేసిన బస్సుల్లో మంత్రి, ఎమ్మెల్యే, జోనల్ చైర్మన్లతో అధికారులు కలిసి బస్సులో మహిళలతో పాటు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఆర్టీసి అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రథమ బహుమతిని దక్కించుకున్న 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' శకటం

-నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామిని అభినందించి అవార్డు అందజేసిన మంత్రి పయ్యావుల

నగరపాలక సంస్థ ప్రదర్శించిన శకటం



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కమిషనర్ బాలస్వామి

అనంతపురం ఆగస్టు15 ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను పురస్కరించుకుని నగరపాలక సంస్థ 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' పేరుతో వినూత్నంగా శకటాన్ని రూపొందించి పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ప్రదర్శించగా ప్రథమ బహుమతి దక్కింది. శుక్రవారం స్థానిక పెరేడ్ గ్రౌండ్లో ఆయా ప్రభుత్వ శాఖలు వారి వారి నైపుణ్యంతో శకటాలను రూపొందించి ప్రదర్శించడం ఆనవాయితీ. అయితే వీటిలో నగరపాలక సంస్థకు చెందిన శకటం ప్రథమ బహుమతి దక్కించుకుంది. దీంతో నగర కమిషనర్ బాలస్వామిని మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్చార్జ్ జిల్లా కలెక్టర్ శివనారాయణ శర్మ తదితరులు అభినందించి అవార్డును అందజేశారు.

మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 15 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సాధన కోసం ఎందరో మహానీయులు ప్రాణాలను త్యాగం చేయడంవల్లే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిం దని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొని యాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీంతోపాటు పార్టీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కోసం ఎన్నో ఏళ్లు అనేక మంది పోరాటాలు చేసి తమ ప్రాణాలను కూడా లెక్క చేయకుండా బ్రిటీష్వారిపై పోరాడి స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. స్వాతంత్ర్య ఫలాలు నేడు మనమంతా అనుభవిస్తు న్నామంటే వారి త్యాగాలే కారణమన్నారు. స్వాతంత్ర్య సాధన అనంతరం దేశానికి ఎందరో మహానీయులు రాజ్యాంగాన్ని రూపొందించి అనేక హక్కు లను కల్పించారన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్ల స్వేచ్ఛా, సమానత్వాలు అందుతున్నాయన్నారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చి రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి, దౌర్జన్యాలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. నాడు బ్రిటీష్వారితో ఏ విధంగా పోరాటాలు చేశామో, నేడు కూటమి ప్రభుత్వంపై కూడా ఇదే రీతిలో పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

చంద్రబాబు విజినరీ లీడర్...! బస్సు నడిపిన బాలయ్య

హిందూపురంలో స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ ,బస్సు నడుపుతున్న ఎమ్మెల్యే

హిందూపురం టౌన్ ఆగస్టు 15 ప్రభాతవార్త

దేశంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓ గొప్ప విజి నరీ లీడర్ అని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్త్రీశక్తిపథకం ప్రారంభం సందర్భంగా హిందూపురంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మహిళలతో కలిసి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ డిపో నుండి ఎమ్మెల్యే నివాసం వరకు బాలకృష్ణ స్వయంగా బస్సు నడిపారు. ఈ సందర్భంగా బాల కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆమె ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని అమలు చేయడం జరుగుతోందని అన్నారు. రాష్ట్రం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో అభివృద్ధి సంక్షేమం రెండు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు.

మండల వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జండా వందనం చేస్తున్న తహసిల్దార్ సుమతి

బ్రహ్మసముద్రం ఆగస్టు 15 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల కేంద్రం నందు తహసీల్దార్ కార్యాలయం నందు సుమతి ఆధ్వర్యం లో స్వాసంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించుకుని పతాకావిష్కరణ గావించారు అదేవిధంగా ఎంపీడి ఓ కార్యాలయంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి జెడ్పిటిసి ప్రభావత ల ఆధ్వర్యంలో పథకావిష్కరణ నిర్వహించడం జరిగింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగింది ప్రభుత్వ కార్యాలయాలు జిల్లా పరిషత్ పాఠశాల కే జి బీవీ పాఠశాల బీ ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల యందు పతాకావిష్కర గావించబడింది మండల పరిధిలోని సచివాలయాలు పాఠశాలలు యందు ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ ఎం సి కమిటీ చైర్మన్ ల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్య క్రమం నిర్వహించ బడింది. అదేవిదంగా సంతే కొండాపురం పంచాయతీ యందు సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో. బై రసముద్రం గ్రామమునందుసచివాలయంలో సర్పంచ్ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. అంబేద్కర్ గురుకుల పాఠశాల కేజీ బీవీ పాఠశాల విద్యార్థులు స్వతంత్ర దినోత్సవం సందర్భంగా సాంస్క్ రృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి

రాయదుర్గం పోలీస్ ఇన్స్పెక్టర్లకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు

రాయదుర్గం ఆగస్టు 15 ప్రభాతవార్త

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారులకు అందిస్తున్న ప్రశంసాపత్రాల్లో భాగంగా రాయదుర్గం నియోజకవర్గం అర్బన్ సీఐ జయ నాయక్. రూరల్ సీఐ వెంకటరమణ లకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందించారు శుక్రవారం జరిగిన వేడుకల్లో భాగంగా అనంతపురంలో ని పరేడ్ గ్రౌండ్లో ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రాలు అందుకున్నారు ఈ సందర్భంగా రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ రాయదుర్గం అర్బన్ సీఐ జయ నాయక్ గార్ల సేవలను రాయదుర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు వీరి సేవలను గుర్తించడం సంతోషకరమైన విషయం ఇలాంటి ప్రశంస పత్రాలు మరెన్నో అందుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

విద్యార్థులకు అస్వస్థత

హిందూపురం టౌన్ ఆగస్టు 15 ప్రభాతవార్త

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

హిందూపురం మండలం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో పదిమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం అల్పాహారం తిన్న వెంటనే విద్యార్థులకు వాంతులు, విరోచనాలు కావడం తో వెంటనే విద్యార్థులను 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మొత్తం 600 మంది విద్యార్థులు ఉన్నారు పాఠశాల హాస్టల్ లో అపరిశుభ్రత కారణంగా విద్యార్థుల స్వస్థతకు గురైనట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

తహశీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కంబదూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త

జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహశీల్దార్ బాలకిషన్

కంబదూరు మండల కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాలకిషన్ మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఆర్ ఐ నాగరాజు, రాష్ట్ర ట్రెజరీ ఉద్యోగుల సంఘం కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి ,సీనియర్ అసిస్టెంట్ పెద్దన్న, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జ్ ఎంపీడిఓ రంగనాయకులకు గౌరవ పురస్కారం

బ్రహ్మ సముద్రం ఆగస్టు 15 ప్రభాతవార్త

అవార్డు అందుకుంటున్న ఇన్చార్జి ఎంపీడీవో రంగనాయకులు

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపి డి ఓ విధులు నిర్వహిస్తున్న కే రంగనాయకులు ఉత్తమ అధికారిగా స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంనందు గౌరవ మంత్రిగారు పయ్యావుల కేశవ్ గారి చేతులమీదుగా ఉత్తమ అవార్డును స్వీకరించారు. అదేవిధంగా బ్రహ్మ సముద్రం ఎంపి డి ఓ కార్యాలయం నందుంసబ్ ఆర్డినేటర్ గా విదులు నిర్వహిస్తున్న హేమంత్ కుమార్ కు సైతం ఉత్తమ అవార్డును జిల్లాపరిషత్ కార్యాలయం నందు చైర్మెన్ గారి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ శివ

బెలుగుప్ప, ఆగస్టు 15 ప్రభాతవార్త

ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఎస్ఐ శివ

బెలుగుప్ప మండల కేంద్రంలోని పోలీస్స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న శివకు ఉత్తమ సేవలకుగాను అవార్డు లభించింది. అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకల్లో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ శివనారాయణశర్మ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంసావత్రాన్ని అందుకున్నారు. మండలంలో ప్రజలకు సేవలు అందించడం వల్ల ఈ అవార్డు లభించిందని పోలీసు స్టేషన్లో ఏఎస్ఐ రామదాసు, పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నియోజకవర్గ వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జాతి సమరయోధులకు ఘనంగా నివాళులు

రాయదుర్గం ఆగస్టు 15 ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు తదితరులు

శుక్రవారం 79వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రజలు వారి వారి నివాసాల్లో వారి వారి సంస్థలలో మువ్వెనల జెండా ఎగరేసి దేశం పట్ల తమ భక్తి భావాన్ని చాటుకున్నారు రాయదుర్గం మండలం ఆవలదట్ల ఉన్నత పాఠశాలలో స్థానిక ఎమ్మెల్య ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు జాతీయ జెండా ఎగరవేశారు పాఠశాల విద్యార్థులతో కలిసి జండా వందనాన్ని స్వీకరించారు అనంతరం 79 వ స్వాతంత్ర దినోత్సవ ప్రత్యేకతను ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఆయన వివరించారు రాయదుర్గం పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ జయ నాయక్ వెంకటరమణ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు అహింసే అస్త్రంగా సాగిన మహాసంగ్రామం లో గెలిచి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన భారతజాతి ముద్దుబిడ్డలు సమరయోధు లకు నివాళులర్పించి స్మరించుకున్నారు ఆయా ప్రాంతాల్లో భారత మాత ముద్దుబిడ్డలు జాతి నాయకులకు పూలమాలవేసి పూజల నిర్వహించి స్వీట్లు పంచుకున్నారు

వాడ వాడల ఎగిరిన త్రివర్ణ ప్రతాపం

డి.హిరెహాళ్ ఆగస్టు 15 ప్రభాతవార్త

జండా వందనం చేస్తున్న ఎంపీపీ పవిత్ర, జడ్పిటిసి హసీనాబాను

హెచ్ ఎస్ తండాలో విద్యార్థులకు పూర్వ విద్యార్థులు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

వాడవాడలా త్రివర్ణ ప్రతాపం రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, సచివాలయాల ఆవరణలో వెన్నెల జెండా మురిసింది. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని డి. హిరెహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో యోగానంద ఆధ్వర్యంలో ఎంపీపీ పవిత్ర, జడ్పిటిసి హసీనాబాను, ఎంపీపీ సలహాదారులు వన్నూరు స్వామి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది త్రివర్ణ పతాకమును ఎగిరివేసి జండా వందనం చేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, ఎం జె పి విద్యార్థులు జెండా ఎగురవేసి వందనం చేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై గురుప్రసాద్ రెడ్డి సిబ్బందితో కలిసి జండా ఎగరవేసి వందనం చేశారు. ఎం ఆర్ సి లో ఎంఈఓ, సిబ్బంది, మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి జండా వందనం గావించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలు, సాంస్క్ రృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. మండల పరిధిలోని హెచ్ ఎస్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు బహుమతులను అందజేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రిన్సిపాల్ శిల్ప ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ ఎన్ పుష్పావతి, ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి జండా వందనం చేశారు. ఎం జె పి పాఠశాలలో ప్రిన్సిపాల్ సిద్ధిసాజిదా ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ రాజు, ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులతో కలిసి నువ్వువన్నెలజండాఎగరవేశారు. మండల పరిధిలోని సచివాలయాల పరిధిలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులతో కలిసి జండాఎగరవేసి జండా వందనం చేశారు.

ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుందాం

కొత్తచెరువు ఆగస్టు 15 ప్రభాతవార్త.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈఓ జి కృష్ణ

కొత్తచెరువు మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ప్రతి కార్యాలయంలో ముందుగా జాతీయ నాయకులు మహాత్మా గాంధీ ,బిఆర్ అంబేద్కర్ తదితర నాయకులు చిత్రపటాలను ఉంచి పూలమాలల వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కొత్తచెరువు డీఈవో కార్యాలయం లో విద్యాశాఖ అధికారి డి కృష్ణప్ప ఆధ్వర్యంలో, పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ జిఎం శంకర్ ఆధ్వర్యంలో, ఎమ్మార్వో కార్యాలయంలో ఇంచార్జ్ తాసిల్దార్ బాల ఆంజనేయులు ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ అధికారి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో, ఎంపీడీవో కార్యాలయంలో, వెలుగు కార్యాలయంలో నారాయణమ్మ అధ్వరంలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది ఈ సందర్భంగా డిఇఓ జి కృష్ణప్ప మాట్లాడుతూ ఎందరో మహానుభావులు తే గ ఫలితమే నేడు మనం స్వేచ్ఛగా బతుకు తున్నామన్నారు విద్యార్థులు ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో డీఈవో కార్యాలయ సిబ్బంది ఏడి లు శ్రీనివాసరావు, మోహన్, లాజర్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవం

సోమందేపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త

జెండా ఆవిష్కరణ లో టిడిపి నాయకులు.

నియోజకవర్గం లోని హిందూపురం పార్లమెంట్ కార్యాలయం ఆవరణంలో ఘనంగా స్వాతంత్రం దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఉదయం 9 గంటలకు ఆవిష్కరణ చేసి స్వీట్లు పంచి పెట్టుకున్నారు స్వాతంత్ర రావడానికి ఎందరో త్యాగదనుల ఫలితమైనని పలువురని స్వాతంత్ర సమరయోధులను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి మేనల్లుడు శశిభూషణ్ ,గోపాల్ యాదవ్, అశ్వర్థ నారాయణ ,బోరుగోపాల్ ,కదిరప్ప ,నాగమణి ,రవిశంకర్ ,గాయత్రి, క్రిస్టప్ప, లలితమ్మ ,నరసింహులు , హరీష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థుల దాహర్తిని తీర్చిన ఎమ్మెల్యే కాలవ

డి.హిరెహాళ్ ఆగస్టు 15 ప్రభాతావార్త

విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించిన తెదేపానాయకులు

రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఇచ్చిన హామీ మేరకు తెదేపా నాయకులకు సూచించి విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించి విద్యార్థుల దాహార్తిని తీర్చారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్. రాజు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి తాగునీటి బోరు వేయించి విద్యుత్ మోటారు బిగించి తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ పాఠశాల ఉపాధ్యాయులు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఎమ్మెల్యే కాలవ దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించినట్లు ఆయన తెలిపారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే కాలవ ఆదేశం మేరకు గత నాలుగు రోజుల క్రితం బోరు తవ్వించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్తు మోటారు ఏర్పాటుచేసి విద్యార్థులకు నీటి సౌకర్యం కల్పించడం జరిగిందని నాగల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సూరి, తెదేపా సీనియర్ నాయకులు శ్రీరాములు, కనిగిరి వన్నూరుస్వామి పాల్గొన్నారు.

ప్రశాంతంగా పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

కళ్యాణదుర్గం టౌన్ , ఆగస్టు 15, ప్రభాతవార్త

ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం కమిటీ దృశ్యం

పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కంబదూరు తాలూక యూనిట్ ఎన్నికలు ఎలక్షన్ అధికారి ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగింది .ఎన్నికలు జిల్లా నాయకులు లెక్కల శ్రీనివాసులు విజయభాస్కర్ రెడ్డి, మల్లికార్జున, హరి బాబు, అల్లాబకష్ పర్యవేక్షణలో జరిగినట్లు వారు తెలిపారు. కంబదూరు తాలూక యూనిట్ అధ్యక్షులుగా తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ కోక రమేష్, ఉపాధ్యక్షులుగా కంబదూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి తిప్పయ్య, జనరల్ సెక్రెటరీ గా కుందుర్పి ఏవో ఈ లక్ష్మీ శంకర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాపురం ల్యాబ్ అసిస్టెంట్ ఎ.సల్లప్ప జాయింట్ సెక్రెటరీ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెస్తరపల్లి రికార్డ్ అసిస్టెంట్ టి. ప్రవీణ్ కుమార్ ట్రెజరర్ , సభ్యులుగా సరిత, దేవకుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కంబదూరు తాలూకా యూనిట్, తరుపున జిల్లా ప్రజా పరిషత్ అనంతపురం కార్యవర్గసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ నాగ మధు

కనేకల్లు ఆగస్టు 15 ప్రభాతవార్త

మంత్రి పయ్యావుల నుండి ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఎస్ఐ నాగ మధు

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా ఆగస్టు 15 న అనంతపురం లో పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో ఉత్తమ అవార్డును ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ చేతుల మీదుగా కనేకల్లు ఎస్సై నాగమధుకు ఉత్తమ ఎస్ఐ అవార్డు అందుకున్నారు, కనేకల్ మండల పరిధిలోని పలు నేరాలపై అత్యుత్తమ ప్రతిభను కనబరిచి వివిధ కేసులో ముద్దాయిలను పట్టి చట్టానికి అప్పగించినందుకు ఎన్నో క్లిష్టమైన సైబర్ అంతరాష్ట్ర కేసులను ఛేదించి ప్రజల మన్నలను పొందిన ఎస్ఐ నాగమధుకు ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు, తన కష్టానికి ప్రతిఫలంగా ఉత్తమ అవార్డు అందుకున్నందుకు గాను కనేకల్ మండల ప్రజలు ఎస్ఐ నాగమధుకు మండల ప్రజలు రాజకీయ నాయకులు ఎస్ఐ నాగమధు ని మెచ్చుకుంటూ సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

కంబదూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

విద్యార్థి మణికంఠకు ప్రతిభా పురస్కారం, నగదును అందజేస్తున్న దృశ్యం

కంబదూరు మండలం నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో జరిగిన పదవతరగతి పరీక్షలలో 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన మణికంఠ అనే విద్యార్థికి స్వాత్రంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిభా పురస్కారాన్ని అందచేశారు. ఆ పాఠశాలలో పనిచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయులు మంగళకుంట నాగరాజు విద్యార్థికి రూ.5వేల రూపాయలు నగదు బహుమతి తో పాటు గోల్డ్ మెడల్, జ్ఞాపికను అందచేశారు. ప్రతి సంవత్సరం పాఠశాలలో మొదట ర్యాంక్ వచ్చిన విద్యార్థికి ప్రతిభ పురస్కారాలను మంగళ కుంట నాగరాజు అందజేస్తున్నట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. అదేవిధంగా పది పరీక్ష ఫలితాల్లో రెండవ స్థానం వచ్చిన సంతోష్ కు రూ. 3వేలు, మూడవ స్థానం మార్కులు సాధించిన గురుప్రసాద్ కు రూ. 2వేల రూపాయల నగదును గ్రామ పెద్దలు మంగళకుంట నరసింహులు ప్రదానం చేశారు. అనంతరం అవార్డులను అందచేసిన ఉపాధ్యాయుడు నాగరాజును, నరసింహులను పాఠశాల సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖరరెడ్డి, గ్రామ పెద్దలు రామమోహన్, అబ్దుల్, శంకరన్నారాయణ, గ్రామప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు

బెలుగుప్ప, ఆగస్టు 15 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలలు 79వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు అనిల్కుమార్, ఎంపిపిపెద్దన్న, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్దతిప్పయ్యలు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తహశీల్దారు జాతీయ జెండా ఎగురవేశారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్వారినుంచి శాంతియుతంగా పోరాటాలుచేసి స్వాతంత్ర్యం సంపాదించారన్నారు. అందులోభాగంగా ప్రభుత్వంఅందించే పథకాలు కూడా ప్రజలకు అందేలాచూడాలని తెలిపారు. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ర్యాలీ నిర్వహిస్తూ ఎన్టీఆర్సర్కిల్లో మానవహారం ఏర్పాటుచేసి ఎస్ఐశివ మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు చేస్తే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని, మనకు స్వేచ్ఛహక్కు, ప్రాథమిక హక్కులు, యువత మాదక ద్రవ్యాలు వాడి చెడిపోతున్నారని, అలాంటి వాటి జోలికిపోకుండా ఉండాలని తెలిపారు. అనంతరం శ్రీనివాస విద్యానికేతన్, సన్రైజర్స్ పాఠశాలలో సైతం స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కార్తిక్కుమార్రెడ్డి జాతీయజెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు మధుసూధన్, రీసర్వే డిప్యూటీతహశీల్దారు గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్, మండల అధికారి లక్ష్మినారాయణ, ఎస్ఐశివ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, నాగరత్నభాయ్, ఉపాధ్యాయులు రామ్మోహన్ చౌదరి, ఎంపిహెచ్ఈఓ విజయ్కుమార్, సిహెచ్ఓ పద్మావతి, ప్రజలు, విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శిలు వి.శంకర్, శ్రీరాములు, మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహశీల్దారు అనీల్కుమార్ →

ప్రతి మహిళ బలమైన ఆర్థిక శక్తిగా ఎదగాలి.

శ్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు.

రాయదుర్గం ఆగస్టు 15ప్రభాతవార్త

ఉచిత బస్సు ప్రారంభిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ప్రతి మహిళ ఓ బలమైన ఆర్థిక శక్తిగా ఎదగాలన్నది ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్య లు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్టీసీ పాత బస్టాండ్ లో శుక్రవారం ఆయన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అందిస్తున్న శ్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... సమాజంలో పేదలకు లబ్ధి చేకూర్చే వివిధ పథకాల అమలుపై ఎన్నికల ముందే సూపర్ సిక్స్ రూపంలో ఎన్డీఏ కూటమి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రానికి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి విరివిగా పెట్టుబడులు పెట్టించడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారు. తద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకొంటూ... సంక్షేమ, అభివృద్ధికి బాటలు వేయడానికి వీలవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే నాలుగు పథకాలను అమలు చేయడం జరిగిందని వెల్లడించారు. ఐదవ పథకంగా శ్రీ శక్తి ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ఈరోజు ప్రారంభిస్తుండటం తనకెంతో ఆనందాన్నిస్తోందన్నారు. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆయా రాష్ట్రాలు కల్పిస్తున్నాయనీ గుర్తుచేశారు. రాష్ట్రంలో రోజుకు 25 లక్షల మంది మహిళలు, బాలికలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తారనేది ఒక అంచనా అని వివరించారు. నెలకు సగటున రూ.162కోట్లమేర వారి ప్రయాణ టికెట్ల భారాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భరించబోతోందనీ పేర్కొన్నారు. ఏపీఎస్ ఆర్టీసీలో 11,449 బస్సులు ఉండగా అందులో 8458 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధార్ కార్డు కానీ ఓటర్ కార్డు కానీ ఇట్లాంటివి ఏవైనా ఐదు రకాల గుర్తింపు కార్డులు చూపించి ప్రయాణించవచ్చని తెలియచేశారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలని, వాళ్ల కాళ్ళ మీద వాళ్లు నిలబడి కుటుంబానికి ఆసరాగా ఉండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షన్నారు. 2029 నాటికి రాష్ట్రం ఆర్థికంగా బలం పుంజుకోడానికి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు.

మండల వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా.

సమరయోధులకు ఘన నివాళులు.

రొద్దం. ఆగస్టు 15 ప్రభాతవార్త.

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరేసిన మండల కన్వీనర్

03ATP15_03ATP15.qxd 15-08-2025 PM 11:27 Page 1

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ

జాతీయ జెండాను ఎగుర వేస్తున్న వైస్ ఎంపిపి నర సింహులు

జాతీయ జెండాను ఎగుర వేస్తున్న సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మి నారాయణ

శింగనమల, ఆగస్టు 15 ప్రభాతవార్త

ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలని స్వేచ్ఛ, సమానత్వం కోసం ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామని సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో వైస్ ఎంపిపి నరసింహులు, సర్కిల్ ఆఫీస్‌లో సిఐ కౌలుట్లయ్య, పోలీస్‌స్టేషన్‌లోఎస్ఐ విజయ్‌కుమార్, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శేషారెడ్డి, సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, గ్రామ సచివాలయంలో సర్పంచు నాగ మునెమ్మ, ఎమ్మార్సి కార్యాలయంలో ఎంఈఓ నరసింహరాజు, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం ఈశ్వరయ్య, పశువైద్య శాలలో సహాయ సంచాల కులు డాక్టర్ పద్మనాభం, కమ్యునిటీ హెల్త్ సెంటర్‌లో డాక్టర్ రోహిత్, కెజిబివి పాఠశాలలో ప్రిన్సిపాల్ గీతారాణి, సబ్ రిజిస్ట్రాం కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ గురునాథ్, గ్రంథాలయం వద్ద గ్రంథాలయ అధికారి జి.కృష్ణ, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, ఎంపీడీఓ భాస్కర్, ఎంపిడిఓ పరిపాలన అధికారి నాగభూషణరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు గోరంట్ల మారుతినాయుడు, మాసుల్ చంద్రమోహన్, సి.వెంకటేష్, మాసుల్ ప్రకాష్, జడేజా, డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, ఏపిఓ భాగ్యలక్ష్మి, ఎంపిఇఓ ఉమా, మహిళా పోలీస్ శిల్పా, బెస్త శంకర్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

గుమ్మేపల్లిలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి

శింగనమల, ఆగస్టు 15 ప్రభాతవార్త

జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న డేగల దంపతులు

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామసర్పంచు డేగల లలితమ్మ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పంచా యితీ కార్యదర్శిలు లీలా వతి, శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది కళ్యాణి, నాగార్జున, రమేష్, మల్లిక, నారాయణమ్మ, ఉపాధ్యాయులు రవి, అంగన్‌వాడీ సిబ్బంది నాగ లక్ష్మి, జయప్రద, టిడిపి నాయకులు డేగల శ్రీనివాసులు, ఓబుళపతి, లక్ష్మ య్య, ఎరిస్వామి, ఆదినారాయణరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కుమ్మరనారా యణ స్వామి, పెద్దపుల్లయ్య, మల్లికార్జున, డేగల కిరణ్, కోయగూర పెద్దన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిదనవాడలో దళితులకు స్మశాన వాటిక స్థలం చూపండి - సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

శింగనమల, ఆగస్టు 15 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు కావస్తున్నా నిదనవాడ గ్రామంలో ఎస్సీ దళితులకు ఇంత వరకు స్మశాన స్థలం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామంలో ఒక మహిళ చనిపోతే ఆమెను పూడ్చేందుకు స్థలం లేక పెన్నానది పారే నీటిలో వదిలి పెట్టడం జరిగి ందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్మశాన వాటికకు స్థలం కేటాయించా లన్నారు. అలాగే సలకం చెరువు వరకు సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాసిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప పాల్గొన్నారు. అనంతరం మండల కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ.. తరిమెల గ్రామంలో బస్టాండ్‌లో వర్షం వస్తే పూర్తిగా గుంతలమయం, నీటి మయం అవుతోందని, ప్రభుత్వం స్పందించి సిసి రోడ్డు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామాంజి నేయులు, జయరాముడు, సూర్యప్రకాష్, శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, ఆంజినేయులు, ధనాంజి, శ్రీనివాసులు, మేకల పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

జెండాకు వందనం చేస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి, సిబ్బంది, విద్యార్థులు

స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకలకు శ్రీ చైతన్య విద్యా సంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పతాక ఆవిష్కరణ కావించారు. అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడు తూ.. ప్రస్తుత సమాజంలో రకరకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వీటిని రూపుమాపడానికి నేటితరం విద్యార్థులు ముందుకు రావాలని సూచిం చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విశ్వనాథ్, కోఆర్డినేటర్ రాధాకృష్ణ, డీన్‌లు భవిత, చిన్న కృష్ణా రెడ్డి, ఏవో రామకృష్ణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

జెండాను ఎగుర వేస్తున్న దృశ్యం

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నా రు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ఎవి.ప్రసాద్ మాటా ్లడుతూ.. 1947 ఆగస్టు పదిహేనున భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వా న్నుంచి విడుదలయిందని దానికి గుర్తుగా, స్వాతంత్ర్యానంతర ప్రభుత్వం ఆగస్టు పదిహేనుని భారత స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడియం.శ్రీనివాసులు నాయక్, జాతీయసేవాపతకం పిఓ జి.ఆనంద్ బాబు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర పోరాట యోధుల స్ఫూర్తికి విఘాతం

బుక్కరాయసముద్రం ఆగస్టు 15 ప్రభాతవార్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల శాఖ ఫలితమే మనం ఈనాడు స్వేచ్ఛ వాయువుల మధ్య జీవిస్తున్నాం. దేశ ప్రజాస్వామ్యానికి చాలా పెద్ద కష్టం వచ్చింది. ఇది రోజు రోజుకి పెద్దదవుతుంది ప్రజాస్వామ్యంగా కలగనున్న స్వాతంత్ర పోరాటాల యోధుల స్ఫూర్తి దెబ్బతింటుంది చివరకు ఇదే రాష్ట్రంలో కూడా 12.5 ఓట్లు అధికంగా లెక్క పెట్టారు దీనికి సమాధానం చెప్పేవారు లేరు. దాదాపు 40 లక్షల పైగా ఓట్లు అధికంగా లెక్క పెట్టారు వీటికి సమాధానం చెప్పలేదు. చివరకు ఓటు మీద కూడా నమ్మకం పోయే పరిస్థితి వస్తా ఉంది ఇదే విషయమే పులివెందులలో కూడా చూశాం ఆఖరకు ఓటరు అధికారుల కాళ్లు పట్టుకొని ఓటు హక్కు అడుక్కొని కాలాన్ని చూస్తున్నాం. ఈ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం మనమందరము కూడా నిలబడాలి అన్నారు. . ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం లోని పార్టీ సీనియర్ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు, జిల్లా అనుబంధ విభా గాల అధ్యక్షులు, కార్యదర్శులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి లు ,సర్పంచులు ,పార్టీ నాయకులు, కార్యకర్త లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శైలజనాథ్

స్వాతంత్ర ఉద్యమంలో బిజెపి పాత్ర శూన్యం

- ప్రాణ త్యాగాలు చేసిన కమ్యూనిస్టులు - దేశాన్ని కాపాడుకోవడానికి మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్

అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో

దేశ స్వాతంత్ర పోరాటంలో బిజెపి పాత్ర శూన్యమని ప్రాణ త్యాగాలను చేసి స్వాతంత్ర ఉద్యమంలో భారత కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అనంతపురం సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ జాతీయ జెండా ఆవిష్కరించి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ..దేశ సంపదను దోచుకుని విదేశాలకు తరలిస్తున్న బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ అలుపెరుగని ఎన్నో పోరాటాలను నిర్వహించిందని ఈ పోరాటంలో ఎంతో మంది కమ్యూనిస్టులు విప్లవ లౌకిక వాదులు ప్రాణాలను సైతం త్యాగం చేశారని తెలిపారు. అల్లూరి సీతారామ రాజు, భగత్ సింగ్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఎంతోమంది ప్రాణత్యాగాలను చేసి సాధించుకున్న స్వాతంత్రాన్ని ఈరోజు దేశాన్ని పాలిస్తున్న బిజెపి విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఏమాత్రం కీలక పాత్ర వహించని వారు దేశ భక్తులమని చెప్పుకునే హక్కు ఆ పార్టీ నాయకులకు లేదని ఆరోపించారు. గడచిన 11 సంవత్సరాల బిజెపి పాలనలో దేశంలో అనేక వ్యవస్థలు విచ్ఛిన్నమయ్యాయన్నారు. ప్రధానంగా ఎన్నికల వ్యవస్థ, న్యాయవ్యవస్థ ప్రమాదంలో పడ్డాయి అన్నారు. భారత రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం గౌరవించడం లేదని లౌకికవాదానికి తూట్లు పొడిచి దేశ సార్వభౌమత్వాన్ని దేశ సమగ్రతను మతసామరస్యాన్ని గాలికి వదిలేసిందన్నారు. దేవాలయాలు, మతాలు చుట్టూ తిరుగుతూ రాజకీయం చేస్తుందన్నారు. బిజెపి పాలనలో మైనార్టీలు, దళితులు ఆదివాసీలపై విపరీతంగా దాడులు పెరిగాయని పేదల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వం బడా పారిశ్రామికవేతుల చేతుల్లో కీలుబొమ్మగా మారిందని ఆరోపించారు. ప్రమాదంలో ఉన్న ఈ దేశాన్ని కాపాడుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాజ్యా ంగాన్ని దేశ సమగ్ర తను మతసా మరస్యా న్ని కాపాడు కోవడా నికి మరో స్వాతంత్ర్య పోరాటానికి కమ్యూనిస్టులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండాను ఎగరవేసే అర్హత లేని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణ స్వామి మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రధాని దేశ స్వాతంత్ర్య సమరయోధుల గురించి, దేశం కోసం వీరమరణం పొందిన వారి గురించి కానీ, ప్రాణాలకు తెగించి దేశా భద్రత కోసం దేసి అంచుల్లో కాపలా కాస్తున్న సైనికుల గురించి ఏమాత్రము మాట్లాడ కుండా తమ పార్టీ 11 సవంత్సర పాలన మూడు పర్యాయాలు పాలన అందించిన వాటిపై మాట్లాడడం దేశ గౌరవాన్ని మంట గలుపు తున్నాడని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాడం లో విఫలం చెందిం దన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో స్వయానా నారా లోకేష్, జగన్ ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్లు ప్రజలు రైతులు ధ్వంసం చేయాలని పిలుపునిచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడానికి తీవ్రంగా ఖండించా రు.స్మార్ట్ మీటర్ల రద్దుకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నగర సిపిఐ కార్యదర్శి ఎన్. శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, ఏ.పద్మావతి జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, బి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఎగురవేసి వందనం చేస్తున్న సిపిఐ నాయకులు

ఉన్నతమైన లక్ష్యంతో ముందుకెళ్తూ అభివృద్ధిలో బాగస్వాములు కావాలి

- ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి - వాడవాడలా రెపరెపలాడిన మ్వున్నెలజెండా - మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పామిడి, ఆగస్టు 15 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకెళ్తూ దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడ వాడలా ఎక్కడచూసినా మువ్వన్నెలజెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణ, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సిఐ యుగంధర్, ఎమ్మార్సీలో ఎంఈఓ జయానాయక్, ఏపిఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఏఈ మధుసూదన్, పామిడి మేజర్‌పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి అశ్వర్థ మనాయుడు, పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మెన్ కొట్టం మాలిక్, మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బొమ్మా మోహన్, చీమల రాము, రూరల్ మాజీ కన్వీనర్ ముసలిరెడ్డి, జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివకార్తీ క్‌రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజ్‌గోపాల్, జాతీయజెం డాను ఆవిష్కరించారు. ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ప్రిన్సిఫాల్ సుభద్ర మ్మ, అధ్యాపకులు నారాయణరెడ్డి, కస్తూర్బా పాఠశాలలో ఎస్ఓ సౌభాగ్యలక్ష్మి, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిఫాల్ అరుణ, మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, కార్యదర్శులు స్వాతంత్ర్య దినత్సోవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. శ్రీ చైతన్య టెక్నో పాఠశాల సీఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి ఆద్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు పెద్దపాటి త్రివర్ణ పతా కంతో ర్యాలీ నిర్వహించి తెలుగుతల్లి, భగత్‌సింగ్, జాన్సీ లక్ష్మిబాయ్, పొట్టిశ్రీరాములు, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పిస్తూ అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారాన్ని చేపట్టిన అనంతరం పాఠశా లలో ఆలపించిన గీతాలు, వేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకోగా శ్రీ నలం దలో డైరెక్టర్ రవి, శ్రీ సరస్వతీ విద్యామందిరంలో ప్రధానోపాద్యా యులు శ్రీనివాస్ ఆద్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశానికి సేవలు అందించిన మహనీయులు సేవలను స్మరించుకున్నారు.

మండల ప్రజాపరిషత్ కార్యలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భోగాతి

శ్రీ చైతన్య పాఠశాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీఈఓ సంతోష్ రెడ్డి.

సమగ్రశిక్ష ఏపీసీ శైలజపై ఎస్పీడీకి ఫిర్యాదు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

ఎస్పీడీకి అంద జేసిన ఫిర్యాదు

సమగ్రశిక్షలో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న ఏపీసీ శైలజపై చర్యలు తీసుకో వాలని విద్యాశాఖ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బండారు శ్యామ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్య దర్శి లోకేశ్వరరెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు చక్రధర్, రాష్ట్ర నాయకులు శివ శంకర్‌రెడ్డి గురువారం విజయవాడలో ఎస్పీడీ శ్రీనివాసరావును కలిసి రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర ఉద్యోగుల పట్ల ఏపీసీ శైలజ చాలా దురుసుగా ప్రవర్తిస్తు న్నారన్నారు. అంతే కాకుండా రెండు పదాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఆమె ఏపీసీగా జనవరి 17న జాయిన్ అయిన తర్వాత సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ పోస్టులు భర్తీ చేయలేదని, బోధనేతర ఉద్యోగులపైనే మొత్తం భారాన్ని మోపారని, నోట్‌ఫైల్, మనువటి ఉత్తర, ప్రత్యుత్తరాలు లేకుండా ఫైళ్లను ప్రాసెస్ చేయ మని బోధనేతర ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఏపీసీ తన లోపాలను కప్పిపుచ్చుకోవడానికి బోధనేతర ఉద్యోగులను మాతృశాఖకు సరెండర్ చేయ డం ద్వారా తన నిరంకుశను ప్రదర్శిస్తుందన్నారు. ఏపీసీ పదవీ కాలం (ఏడు నెలలు)లోనే సూపరింటెండెంట్ ఇక్బాల్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్లు హాజీ వలీ, మధుసూదనరావు, షబీనా, జూనియర్ అసిస్టెంట్ బాలకుళ్లాయప్పలను మాతృశాఖకు సరెండర్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా డీపీ సీ ముందస్తు అనుమతి లేకుండా కేజీబీవీలలో భర్తీ చేయని ఖాళీలను భర్తీ చేస్తుందని, ఏపీసీ చాలా అహంకారంగా ప్రవర్తిస్తుందన్నారు. బోధనేతర ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు పట్ల ఏపీసీ ప్రవర్తిస్తున్న ప్రవర్తనపై, ప్రభుత్వ పథకాలు-కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇందుకు ఎస్పీడీ స్పందిస్తూ...మీ సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.

జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్)

- నగర అధ్యక్షులుగా చెరుకూరి రామాంజనేయులు

నగర అధ్యక్షులును చెరుకూరి రామాంజనేయులును సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త

జర్నలిజం వృత్తిలో గత 19 సంవత్సరాలుగా ఎనలేని సేవలు అందించిన చెరుకూరి రామాంజనేయులును నగర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు జాప్ రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్‌లో జాప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, జాప్ జిల్లా అధ్యక్షుడు బండి భాస్కర్ రెడ్డిలు నూతనంగా ఎంపికైన రామా ంజనేయులకు నియామక పత్రాన్ని అందజేశారు. నగర అధ్యక్షునితో పాటు నగర ఉపాధ్యక్షుడిగా మల్లికార్జున, కార్యదర్శిగా కుంచవు భాస్కర్, సహాయ కార్యదర్శిగా ఎనుముల కుల్లాయప్పు, కోశాధికారిగా సీ.హరికృష్ణలను ఎంపిక చేశారు.

సంపాదన శాశ్వితం కాదు.. సంతోషంగా జీవించటమే ముఖ్యం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచు బెల్లాల ప్రమీల - విద్యార్థులకు పెన్నులు నోటుపుస్తకాల పంపిణీ

పామిడి, ఆగస్టు 15 ప్రభాతవార్త

విద్యార్థుల పెన్నులు నోటుపుస్తకాలను పంపిణీ చేస్తున్న సర్పంచు బెల్లాల ప్రమీల

మానవునిగా జన్మించిన ప్రతి ఒక్కరూ విలువలతో జీ వించటం చాలా అవసరం అని సం పాదన శాశ్వితం కాదని సం తోషంగా జీవించటమే ముఖ్యం అని నీలూరు సర్పంచు బెల్లాల ప్రమీల పేర్కొన్నారు. మండల పరిదిలోని నీలూరు సచివాలయం నందు శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని సర్పంచు బెల్లాల ప్రమీల జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రాన్ని సాధించిన మహనీయుల సేవలను విస్మరించరాదని తెలియజేస్తూ వారి సేవలను స్మరించుకుంటూనే అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ప్రతిఒక్క రూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రజాప్రయోజనాల కోసం సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు ఎళ్ళవేళలా ముందుంటామని వివరించారు. వైసీపీ రైతువిబాగం జాయింట్ సెక్రెటరీ బెల్లాల రమణారెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత ఆపదలో ఉన్నవారికి సేవా కార్యక్రమాలకు వినియోగిస్తూ సహాయ గుణాన్ని అలవర్చుకుంటే పుణ్యఫలం సిద్ధిస్తుందని తద్వార నలుగు రిరి సహాయం చేశామన్న సంతృప్తిని ఇస్తుందన్నారు. అనంతరం బెల్లాల ప్రమీల బెల్లాల రమణారెడ్డి కలిసి విద్యార్థులకు పెన్నులు, నోటుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కార్యదిర్శ మదన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామాంజనేయులు, వైసీపీ పోలింగ్ బూత్ కన్వీనర్ ధర్మేందర్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం విద్యా అభివృద్ధికి మరో అడుగు...!

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

ఆడిటోరియం ప్రారంభిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

అనంత నగరంలోని జూనియర్ కాలేజ్ (వొకేషనల్)లో జెండా వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపీ లాడ్స్ ద్వారా మంజూరైన పది లక్షల రూపాయల విలువ చేసే ఆడిటోరియం ప్రారంభోత్స వం చేయడం జరిగింది ఈ ఆడిటోరి యం విద్యార్థులకు సాంస్కృతిక, విద్యా కార్యక్రమాల నిర్వహణకు ఒక అద్భుత వేదికగా నిలుస్తుంది. ఈ ఆడిటోరియం విద్యార్థులకు స్టడీ అవర్స్, మధ్యాహ్న భోజన కార్యక్రమం, ఇండోర్ గేమ్స్ వంటి పలు కార్యకలాపాలకు ఉపయోగపడుతుంది. మన యువత భవిష్యత్తు కోసం ఇలాంటి సదుపా యాలు మరింత పెంపొందించేందుకు కృషి చేస్తూనే ఉంటాను. ప్రారం భోత్సవం సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గతంలో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ దేశ భవిష్యత్తు కోసం యువత ముందుకు రావాలని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని, దేశ భద్రత కోసం ఎంతో మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని బాధ్యతగా ఉండాలని, కన్న తల్లి లాంటి మన దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చాను.

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పూర్వ విద్యార్థుల తీపి గుర్తుగా బెంచీలు విరాళం

04ATP15_04ATP15.qxd 15-08-2025 PM 11:19 Page 1

ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్

- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం ఆగస్టు 15ప్రభాతవార్త

పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా, ఉజ్వలంగా తీర్చిదిద్దే బాధ్యతను మన దరం తీసుకోవాల్సిన సమయం ఇదేనని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సూచించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాయదుర్గం రూరల్ పరిధిలోని ఆవులదట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. మీ సందర్భంగా ఆయన పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ.... భావిభారత పౌరులైన పిల్లల మధ్య బానిస సంకెళ్ల నుంచి భారతమాతకు విముక్తి కల్పించిన త్యాగధనులను, మహనీయులను గురించి స్మరించుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర భారతదేశం అనేక సవాలను ఎదుర్కొంటూనే మైలురాళ్లను దాటుకుంటూ ఇంత దూరం రాగలిగిందని గుర్తు చేశారు.

నేడు ప్రపంచమంతా మన భారతదేశం వైపు చూస్తూ ఉందన్నారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా తయారయ్యామన్న శుభవార్త మనందరికీ ఎంతో గర్వకారణమన్నారు. ఒకటి, రెండు స్థానాల్లో భారతదేశం చేరుకోవడానికి ఇక ఎంత దూరం లేదన్నారు. అట్లాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో బలమైన పునాదులు వేసుకుంటున్నామన్నారు. దేశాభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మానానికి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధి మినహా వీరిరువురికి వేరే వ్యాపకం ఉండ ్నారు. నిరంతరము ప్రజలు, అభివృద్ధి గురించి ఆలోచించే నాయకులు మన కు లభించడం మనందరి అదృష్టమన్నారు. మంచి పాలనా దక్షిత కలిగిన నాయకులు దేశానికి, రాష్ట్రానికి సేవలు అందిస్తున్న సందర్భంలో... రాయదుర్గం ప్రాంతం సుభిక్షంగా మారడానికి మనం కూడా అనేక రకాలుగా ప్రయ త్నం చేస్తూనా్నమని కాలవ వివరించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

వెనుకబాటుకు మారుపేరుగా చెప్పుకొనే రాయ దుర్గం నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించటానికి శ వంచన లేకుండా పని చేస్తున్నానన్నారు. అబి. వృద్ధికి మారు పేరుగా, సుసంపన్నమైన, సస్యశ్యామలమైన ప్రాంతంగా తప ్పక మార్చుతామన్నారు. లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలనే ఒక సంక ల్పం పెట్టుకున్నామన్నారు. భైరవా ణితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలు తర లించడంతో పాటు రూ.270 కోట్ల ఖర్చుపెట్టి జీడిపల్లి నుంచి అవుల దట్లకు కాలువ నిర్మించ బోతున్నా మన్నారు. ఈ ప్రాంత ప్రజలు 20 ఏళ్ల తర్వాత అయినా. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ పనులు చేశారని చెప్పుకునేలా చేస్తా్తమన్నారు. ప్రజలు హాయిగా ఆనందంగా ఉండడానికి అవకాశం కల్పించా రని భవిష్యత్ తరాలు అనుకునే విధంగా రాయదుర్గాన్ని అభివృద్ధిబాట పట్టిం చబోతు న్నామన్నారు. రాయదుర్గం ప్రజలందరి ఆశీస్సులతో, అండదం డలతో ఈ ప్రాంతాన్ని ఉన్నతం గా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

మడకశిర టౌన్ ఆగస్టు 15 ప్రభాతవార్త

మడకశిర పట్టణం లో అమరాపురం బస్టాండ్ నందు "స్త్రీ శక్తి" సూపర్ సిక్స్ హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ: మహిళలకు ఇచ్చిన మరొక హామీని నెరవేర్చిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులు ఎన్నికల హామీ లో భాగంగా సూపర్ సిక్స్ పథకంలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూటమి నాయకులుఎన్నికల ప్రచారంలో జిల్లాలో ఉచిత ప్రయాణం అని చెప్పగా మహిళల పట్ల ఆడపడుచుల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు ముందు చూపుతో జిల్లా కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఐదు రకాల బస్సు సర్వీసులలో నారీమణులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిం ్నారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మహిళలకు 45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని చెప్పి ఇవ్వలేకపోయారని కానీ కూటమి ప్రాంతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ హామీలో ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ఆగస్టు 15వ తేదీ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు.ఇంటింటికి వెళ్లి వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వం మీద ఏ విధంగా అసత్యాలు పలుకుతారు బాబు సూపర్ సిక్స్ బూటకమని ఎన్నిక ్లల్లో ఇచ్చిన హామీ పథకాలు ప్రవేశ పెట్టలేదని గాలి మాట లు మాట్లాడిన వైకాపా నాయకులు ఇప్పుడు ప్రజల ముందు ఏ విధంగా పోతారని,ఎన్టీఆర్ భరోసా పెన్షన్, ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ, మెగా డీఎస్సీ, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఇప్పుడు మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, గతంలో వైసిపి ప్రభు త్వానికి భయపడి రాష్ట్రం విడిచి వెళ్లిన కంపెనీలను మళ్లీ రాష్ట్రానికి రప్పించడం ,అమరావతి పునర్నిర్మాణం, వంటి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నెరవేర్చినందుకు ప్రజల ముందు వైసీపీ నాయకులు తప్పు ఒప్పుకో వాలన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడికైనా ప్రయాణిం చవచ్చన్నారు. దీంతో పాటు ఇప్పటికే అన్ని పథకాలు అమలు చేస్తున్నా.. వైసీపీ నాయకులు విమర్శలు చేయడంపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు వ్యవస్థల్ని నాశనం చేసి, అప్పులు పెట్టి వెళ్లినా ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజా, వైస్ చైర్మన్లు వెంకట లక్ష్మమ్మ, ప్రభావతి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర,మేఘన రమేష్, ఉమా శంకర్, శ్రీనివాసులు, సావిత్రమ్మ, పార్వతమ్మ, ఐదు మండలాల కన్వీనర్లు, కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు,నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మహిళలతో ఉచిత బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

రాష్ట్ర ప్రజలందరికీ 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ ఆగస్టు 15 ప్రభాతవార్త.

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మడకశిర పట్టణంలో తన క్యాంపు కార్యాలయం. మున్సిపల్ కార్యాలయం. జూనియర్ కాలేజ్. ఎం జె పి గురుకుల పాఠశాల. తదితర కార్యాలయాలలో శుక్రవారం ఎమ్మెల్యే.రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలు పలు ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ : బ్రిటీషువారి దాస్యశృంఖలాల నుండి భరతజాతిని విడిపించేందుకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితంగా లభించిన స్వాతం త్ర్యాన్ని మనం జాగ్రత్తగా వినియోగిం చుకోవాలని, మన అభ్యున్నతితో పాటు దేశ అభ్యున్నతికి ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతిఒక్కరూ గుర్తుచే సుకోవాలని, వారికి ఘనంగా నివాళులు అర్పించాలని తెలిపారు .గ్రామాలుపట్టణాలు మధ్య పెరుగుతున్న అంతరం, లింగ వివక్ష, కులం అడ్డుగోడలు, తీవ్ర వాదం, ప్రాంతీయ వాదం, పెద్దల పట్ల నిర్లక్ష్యం, అక్కడక్కడ మహిళలపై జరుగుతున్న దాడులు లాంటివి సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారాయి. ఈ పరిస్థితిలో మార్పునకు యువత బాధ్యత వహించాలి. భారతదేశ సాంస్కృతిక పునరుజ్జీవనంతో పాటు మన జాతీయ భాషల సాహిత్యం, కళాత్మక వ్యక్తీకరణలకు పూనర్వైభవం తీసుకు వచ్చే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. ప్రభుత్వం, పౌరసమాజం కలిసి ముందుకు సాగిన ప్పుడే సవాళ్ళను మరింత సమర్థవంతంగా ఎదుర్కోగలము. ఈ దిశగా దేశంలోని ప్రతి పౌరుడు అభివృ ద్ధి చోదక శక్తిగా ఎదగాలని సూచించారు, తాసిల్దార్ కార్యాలయం నందు స్వతంత్ర సమరయోధులు మేళ వాయి గోవిందరెడ్డిని సన్మాని ంచి, మున్సిపల్ కార్యాలయం నందు విశిష్ట సేవలు కనబరిచిన మున్సిపల్ సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, కళాశాల ప్రాంగణంలో క్రీడా పోటీల్లో ప్రథమ స్థానం నిలిచిన విద్యార్థులకు పురస్కారాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, మున్సిపల్ కమీషనర్ జగన్నాథ్, జిల్లామైనార్టీ అధ్యక్షుడు భక్తర్, రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారా యణ, వైస్ చైర్మన్ లు వెంకట లక్ష్మమ్మ, ప్రభావతి,కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర, మేఘన రమేష్, శ్రీనివాసులు, ఉమాశంకర్, కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవంలో పరిటాల శ్రీరామ్, ఎంపీ పార్థసారథి

మహిళలతో బస్సులో ప్రయాణించిన శ్రీరామ్, పార్థసారథి

ధర్మవరం రూరల్ ఆగస్టు 15 ప్రభాతవార్త

స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచి తంగా ప్రయాణించే అవకాశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కల్పి ంచిందని ఎంపీ పార్థసారథి తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ పథకాన్ని ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో మహిళలు ప్రయా ణించే బస్సును ఎంపీ పార్థసారథి తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి శ్రీరామ్, ఎంపీ పార్థసారథి ప్రయాణిం చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఆ రోజు ఆస్తిలో సమాన హక్కు కల్పించింది తెలుగుదేశంపార్టీ అని.. అదే స్ఫూర్తితో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు మహిళా పక్షాన నిలబడుతున్నారన్నారు. సూ పర్ సిక్స్ పథకాల్లో కూడా మహిళలకు పెద్ద పీట వేశారన్నారు. ఇప్పటికే ఉచిత ంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారని, తల్లికి వందం ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ ఇచ్చారని.. ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం గా ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు. ఇది పని చేసే మహిళలకు ఎంత గానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. కూలీ పనులకు వెళ్లే వారు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే వారు బస్సుల్లో వెళ్లాలంటే గతంలో డబ్బు ఖర్చు చేసే వారని.. ఇప్పుడు అలాంటి అవసరం ఉండద న్నారు. మహిళలు ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణిం చవచ్చన్నారు. దీనిని అంతా సద్వినియోగం చేసుకోవాలని.. కొంత సంయ మనంతో ఉండాలన్నారు. ధర్మవరం చేనేతలకు ఉపయోగపడే విధంగా ఉచిత విద్యుత్ తో పాటు మగ్గం నేసే ప్రతి చేనేతకు 25 వేల ఆర్థిక సాయం త్వరలో అందుతుందన్నారు. మరోవైపు ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని పథకాలు అమలు చేస్తున్నారన్నా రు. ఇప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడికైనా ప్రయాణించ వచ్చన్నారు. దీంతో పాటు ఇప్పటికే అన్ని పథకాలు అమలు చేస్తున్నా.. వైసీపీ నాయకులు విమర్శలు చేయడంపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు వ్యవస్థల్ని నాశనం చేసి, అప్పులు పెట్టి వెళ్లినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాల్ని అమలు చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సత్య నారాయణ, పట్టణ అధ్యక్షులు పరిచే సుధాకర్, పురుషోత్తం గౌడ్, మహేష్ చౌదరి, తెదేపా మహిళలు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం

ఉచిత బస్సును నడుపుతున్న పరిటాల శ్రీరామ్

పీవికేకే ఐటీలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

అనంతపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త బ్యూరో

పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు ప్రధాన అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అందరితో జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భ ంలో ఆయన మాట్లాడుతూ..స్వాతంత్రం మనకు త్యాగఫలితం. దేశాన్ని స్వేచ్ఛా వాతావరణంలో నిలబెట్టడానికి మన పూర్వీకులు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువకూడదు. ప్రతి విద్యార్థి తన రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించి, సమాజం మరియు దేశ అభివృద్ధికి తోడ్పడాలి" అని పిలుపునిచ్చారు. కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి అధ్యాపకులకు విద్యార్థిని విద్యార్థులకు శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ తరఫున అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా. ప్రదీప్, ఏఓ.డా.మనోహర్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జెండా ఎగుర వేస్తున్న దృశ్యం

మారుమూల ప్రాంతానికి విద్యాలయాన్ని తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి పరిటాల రవి

- పేదింట విద్యా వెలుగులు నింపిన సూర్యుడు పరిటాల రవి - స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత - పేరూరు ఎంజేపీ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు - పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే సునీత - ఎమ్మెల్యే స్ఫూర్తితో మరికొందరు ముందుకొచ్చి రూ.4.50లక్షల విరాళం

రామగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త

మారుమూల ప్రాంతానికి గురుకుల పాఠశాల తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి పరిటాల రవి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం పేరూరు ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆమె స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆతర్వాత జాతీయ పతకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. స్వాతంత్ర సమరయోధుల వేషదారణలో ఉన్న చిన్నారులను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతతో పాటు సీఐ శ్రీధర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. జెండా ఆవిష్కరణ ఎలా చేయాలి, జెండా రంగులు, ఎవరు రూపకల్పన చేశారు, అయన జన్మించిన రాష్ట్రం, జిల్లా గురించి, ఆగష్టు 15న జెండా ఎవరు ఎగురవేస్తారు వంటి ప్రశ్నలు అడిగారు. వీటిలో సరైన సమాధానాలు చెప్పిన వారికి సీఐ శ్రీధర్ ప్రశంసిస్తూ పెన్నులు బహుమతి ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే సునీత పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. సీఐ శ్రీధర్‌తో పాటు స్థానిక టీడీపీ నాయకులు, మండల నాయకులు 10 నుంచి 20వేలు చొప్పున విరాళాలు ప్రకటించారు. ఇలా మొత్తం రూ. 4.50లక్షలు విరాళంగా వచ్చింది. ఈ సందర్భంగా విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కర్నీ ఎమ్మెల్యే సునీత అభినందించారు. ఒకప్పుడు ఈప్రాంతం వారు చదువుకోవాలంటూ సుదూర ప్రాం తాలకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. అలాంటి సమయంలో ఎన్టీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో అప్పటి మంత్రి పరిటాల రవీంద్ర చొరవ తీసుకుని గురుకుల పాఠశాల వచ్చేలా చేశారన్నారు. ఎంతో మంది పేదల ఇంట విద్యా వెలుగులు పంచిన వ్యక్తి పరిటాల రవి అన్నారు. ఆ రోజు ఈ పాఠశాల తీసుకురావడం వలనే వేల మంది విద్యార్థులకు భవిష్యత్‌ను ఇచ్చినట్టైందన్నారు.

రామగిరి ప్రాంతానికి తాను కూడా బాలికల గురుకుల పాఠశాల తీసుకొచ్చానన్నారు. ఈ రెండు పాఠశాలల అభివృద్ధికి ఎంతో మంది సహకరించారన్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజున మీ పాఠశాల అభివృద్ధికి దోహదపడిన వారిని గుర్తు చేసుకోవడం సంతోషంగా ఉందన్నా రు. పిల్లలు చిన్నప్పటి నుంచి దేశ భక్తి, క్రమశిక్షణ అలవరు చుకోవాలని సూచించారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండి.. ఉన్నత లక్ష్యాలతో ముందు ెకళ్లాలన్నారు. రేపు మీరు చదివిన పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరులు

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేతో పాటు సిఐ, ఉపాధ్యాయులు, విద్యార్థులు

కదిరిలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కదిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మదరసా మసీదులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావుల పోరాట ఫలితమే నేడు మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యం రాకముందు ఒకరకమైన ఆలోచన ఉండేదని, భారతదేశంలో అన్ని కులాలు, మతాలు కలిసి ఉండటం, అసంభవం అన్న ఆలోచనతో విభజించు పాలించు అన్న ఆంగ్లేయుల సిద్ధాంతంతో భారతీయుల మధ్య చిచ్చు రేపారన్నారు. దీంతో భారతీయులంతా ఏకమై కులాలు,మతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు, దళితులు ఇలా అన్ని వర్గాల వారు ఏకమై పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. అన్ని మతాల వారు కలుసి 79వ స్వాతంత్రర్య దినోత్సవం జరుపుకుంటున్నామంటే ఎంతో సంతోషంగా ఉందని ఇలాగే భవిష్యత్తులో కూడా కొనసాగించాలన్నారు. కదిరిలో ముస్లింలు, హిందువులు కలిసి ఉండటం కదిరికి విశిష్టత ఉందన్నారు. అందరు కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడంతోపాటు ఎన్నో సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నామన్నారు. హిందూ, ముస్లింసోదరులు భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో కదిరి ప్రాంత అభివృద్ధికి కలిసి కట్టుగా పని చేద్దామని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మదరసా కమిటీ సభ్యులు, మత పెద్దలు పాల్గొన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో న్యాయమూర్తి, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా బాహుద్దీన్, కమిషనర్ కిరణ్‌కుమార్, ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ, డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ శివనారాయణస్వామి, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు మురళీ కృష్ణ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పోలప్ప, బిసి వెల్ఫేర్ కార్యాలయంలో ఏబిసిడబ్ల్యూఓ బాలాజీ, సాంఘీక సంక్షేమ కార్యాలయంలో రెడ్డి బాలాజీలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ వెంకటనారాయణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిసనావుల్లా, ఏఓ శ్రీహరినాయక్, పంచాయితీరాజ్‌శాఖ కార్యాలయంలో ఏఈ వెంకటరెడ్డి, ప్రైవేట్ పాఠశాలల్లో బ్లూమూన్ పాఠశాలలో బ్లూమూన్ విద్యా సంస్థ చైర్మన్ మంచి శివశంకర్, వాల్మీకి పాఠశాలలో వాల్మీకి విద్యా సంస్థల చైర్మన్ అనిల్‌కుమార్‌రెడ్డి, శాంతినికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ మోమిన్ సలీమ్‌బాషా, హరీష్ పాఠశాలలో ప్రిన్సిపాల్ కిరణ్, బేరిపల్లి సమీపంలోని జైన్ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు ఉమా మహేశ్వర్‌రావు, సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వేమా యాదవ్, సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణ, బిజెపి కార్యాలయంలో తలుపుల గంగాధర్, జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌టిఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ప్రస్తుతం రాజకీయాల్లోకి వచ్చిన వారు డబ్బే పరమావదిగా ఆలోచన చేస్తున్నారన్నారు. పదవి ఉంటే అధికారం చెలాయించ వచ్చన్న ఆలోచనతో ముందుకు పోతూ సామాజిక బాధ్యతను మర్చి పోతున్నారన్నారు. విద్యార్థులు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని, 10 మందికి మంచి చేసేలా విద్యార్థి దశ నుంచే నాయకులుగా ఎదగాలన్నారు. ఎందరో మహనుభావుల త్యాగ జీవిత ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అనంతరం ఎన్‌సిసి విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

సమరయోధుల త్యాగాలు మరువలేనివి

స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

హిందూపురం ఆగస్టు 15 ప్రభ